

ముగ్గులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

బంజారాహిల్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ గౌరీశంకర్‌కాలనీలో ముగ్గుల పోటీలు జరిగాయి. స్థానిక మహిళలు, యువతులు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అపార్ట్‌మెంట్ సంస్కృతి రావడంతో ముగ్గులు తగ్గిపోయాయని చెప్పారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న వేణుగోపాలస్వామి

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

బంజారాహిల్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు, నిరాశ్రయులకు, పేదలకు దుస్తులను పంపిణీ చేస్తున్నామని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ నేత సీపీ వేణుగోపాలస్వామి అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్‌పార్కు వద్ద జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు ఆయన దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతీ నియోజకవర్గంలో పేదలకు, జీహెచ్ఎంసీ కార్మికులకు దుస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మాధవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యవ్యవస్థను బలోపేతం చేయాలి

- ప్రొఫెసర్ జి.హరగోపాల్

రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించి వాటిని విద్యా సంస్థల కోసమే ఖర్చు చేయాలని సూచించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ విద్యా పటిష్టత - సమాజ భాగస్వామ్యం - ప్రభుత్వ కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని, ఈ సంక్షోభానికి గల కారణాలను వెతికి పట్టుకుని, పరిష్కారాలు చూపడానికి విద్యా కమిషన్‌ను నియమించాలని సూచించారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ చక్రధర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, నాయకులు అట్లూరి విజయ్, పెద్దింటి రామకృష్ణ, కె.ఎస్.ప్రదీప్, ఎం.ఎం.కిష్టప్ప, పరశురాం, నాగిరెడ్డి, పి.మహేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, పాఠశాల విద్యలో ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బాసర ట్రిబుల్ ఐటీలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని వారు ప్రభుత్వానికి సూచించారు.



స్పోర్ట్స్ డే సందర్భంగా సనత్‌నగర్ ఏడుగుళ్ల మైదానంలో విద్యార్థులు నృత్యాలు చేశారు. అక్కడున్న వారికి కనువిందు చేశారు.
- హైదరాబాద్ సిటీ

ప్రజల మనిషి మర్రి చెన్నారెడ్డి : తమిళిసై

● ఘనంగా 105వ జయంతి వేడుకలు



మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న తమిళిసై, మర్రి శశిధర్‌రెడ్డి కుటుంబసభ్యులు

కవాడిగూడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్రమంత్రి, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఇందిరాపార్కు రాక్‌గార్డెన్‌లో ఆయన సమాధి వద్ద మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ మర్రి రవీందర్‌రెడ్డి, సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై ముఖ్య అతిథిగా హాజరై సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఆ తర్వాత మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌తో పాటు మరి కొంతమంది ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. రాజకీయ నాయకులకు, యువతకు చెన్నారెడ్డి ఆశయాలు, ఆలోచనలు మార్గదర్శకం కావాలన్నారు. తమిళనాడు గవర్నర్‌గా ఆయన ఉన్న సమయంలో తాను పీజీ విద్యార్థినిగా ఉన్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. మర్రి చెన్నారెడ్డి లలిత కళలను అమితంగా ప్రేమించే వారని మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌రావు పేర్కొన్నారు. ఆయన స్మారకార్థంగా రాక్ గార్డెన్‌ను ఒక కళాక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మర్రి చెన్నారెడ్డి చిత్రపటంతో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను పునరుద్ధరించాలి



భట్టివిక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బంజారాహిల్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద శిథిలావస్థకు చేరిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు మాల వెలుగు సంఘం నాయకులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. అంబేడ్కర్ భవన్ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అలాగే, రాష్ట్రంలో బియ్యం ధరలు చుక్కలనంటుతున్నాయని, ప్రభుత్వం నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిలింనగర్‌లోని పద్మాలయ అంబేడ్కర్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాల వెలుగు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకేశ్వర్ రావు, నాయకులు మనేందర్, సాయిబాబు, శ్రీరాములు, బన్నప్ప పాల్గొన్నారు.

సాహిత్య వారసత్వం కొనసాగాలి

- నందిని సిధారెడ్డి ● ముఖచిత్రం, ముందడుగు గ్రంథాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పుస్తకాలు చదవడమే తక్కువ అవుతున్న నేటి పరిస్థితుల్లో సాహిత్య వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. అమ్మంగి వేణుగోపాల్, ఆయన కుమార్తె అమ్మంగి కవితాస్వామి రచించిన పుస్తకాలను ఒకే వేదికపై ఆవిష్కరించుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శనివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అమ్మంగి వేణుగోపాల్ రచించిన 'ముఖచిత్రం', అమ్మంగి కవితాస్వామి రచించిన 'ముందడుగు' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నందిని సిధారెడ్డి పుస్తకాలను ఆవిష్కరించి రచయితను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని, పుస్తకాలను కాపాడుకోవాల్సిన అవసరముందని అన్నారు. తండ్రీ, కూతుళ్ళ పుస్తకాలను ఆవిష్కరించుకోవడం మరిచిపోని విషయమన్నారు. ఇలాంటి వారసత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. ప్రముఖ రచయిత డా.ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ అమ్మంగి వేణుగోపాల్ ప్రేరణతో తనలాంటి వారు ఎంతో మంది కవిత్వం రాశారని గుర్తుచేశారు. ఆయన కుమార్తె కవితాస్వామి కూడా ప్రేరణ పొంది కవిత్వం రాయడం అభినందనీయమని అన్నారు. శిల్పం సమాజానికి కనిపించేలా చేసేవారే కవి అని అన్నారు. తెలంగాణ భాషాభివృద్ధికి అమ్మంగి వేణుగోపాల్ కృషి చాలా ఉందని అన్నారు. జంట పుస్తకాలను ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి.వి.నరసింహస్వామి, పిలక్ష్మీనారాయణ, తిరునగరి దేవకీదేవి, డా.అప్పం పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు

● మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్లు : పొన్నం



గౌడ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

పంజాగుట్ట/అఫ్జల్‌గంజ్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): "రాష్ట్రంలోని కల్లుగీత వృత్తి రక్షణకు తగిన చర్యలు చేపడతాం. గౌడ సామాజిక వర్గానికి మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చెప్పారు. తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం క్యాలెండర్-2024ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన విక్రమ్‌గౌడ్

బీజేపీకి రాజీనామా చేసిన దివంగత మాజీ మంత్రి ఎం.ముఖేశ్ గౌడ్ తనయుడు ఎం.విక్రమ్‌గౌడ్ త్వరలోనే కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సంక్రాంతి తరువాత సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ఈ సందర్భంగా విక్రమ్‌గౌడ్ తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నంతో చర్చించినట్లు చెప్పారు.

కులగణనపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలి

బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని పార్లమెంట్ ఎన్నికలలోపే కులగణనపై మోదీ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ. 2 లక్షల కోట్లు కేటాయించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి వేలాది మంది బీసీలతో పార్లమెంట్ ముట్టడిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో బీసీల సంక్షేమానికి ఏం చేసిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీ కులగణన, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు మద్దతు తెలుపుతారని అన్నారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, సుధాకర్ ముదిరాజ్, కోట్ల శ్రీనివాస్, నందగోపాల్, రామకృష్ణ, టి.రాజ్‌కుమార్, సి.రాజేందర్, ఉదయ్‌నేత, లింగయ్యయాదవ్, రాందేవ్, మల్లేష్, జి.కృష్ణయాదవ్, రాజేష్‌నేత పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న జెక్‌కాలనీ అసోసియేషన్ సభ్యులు

సండే మార్కెట్ సమస్యకు పరిష్కారం చూపండి

● ఎమ్మెల్యేకు జెక్‌కాలనీ అసోసియేషన్ వినతి

సనత్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): జెక్‌కాలనీవాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిశారు. ఆదివారం ఎర్రగడ్డ మార్కెట్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డితో కలిసి తలసానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ గతంలో ఈ సమస్యపై అన్ని ఉన్నతశాఖల అధికారులతో మాట్లాడానని తెలిపారు. పండుగ తర్వాత సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్, కాలనీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.



దైవసన్నిధానం పాలక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వీబీ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్, ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ
● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి

పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్‌తో నిర్వహించాలి

● విశ్రాంత జస్టిస్ వి.చంద్రకుమార్



మాట్లాడుతున్న విశ్రాంత జస్టిస్ చంద్రకుమార్

చార్మినార్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని విశ్రాంత జస్టిస్ వి.చంద్రకుమార్ సూచించారు. శనివారం పురానీహవేలిలోని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 'బ్యాలెట్ పేపర్ తేవాలి.. ఈవీఎంను తొలగించండి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎంపీజే జిల్లా స్థాయి నాయకులతోపాటు పలు సామాజిక సంస్థల ప్రతినిధులు, మేధావులు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశాలలో సైతం సార్వత్రిక ఎన్నికలలో బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగిస్తుండగా మన దేశంలో ఎందుకు ఉపయోగించరని వారు ప్రశ్నించారు. మన దేశంలో ఉపయోగిస్తున్న ఈవీఎంలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రతిపక్షాలు సైతం ఈవీఎంల పట్ల సుముఖంగా లేవని వారు అన్నారు. ఎంపీజే జనరల్ సెక్రెటరీ సలీముల్ హిందీ సమావేశానికి కన్వీనర్‌గా వ్యవహరించారు. సమావేశంలో ఎంపీజే ప్రతినిధులు ఏహెచ్ షకీల్, షేక్ ఖాసిం, హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ అతిఫ్ ఇస్మాయిల్, షహనాజ్ ఫాతిమా, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



పోగొట్టుకున్న పట్టీలను అందజేస్తున్న బంజారాహిల్స్ డీఐ జాకీర్ హుస్సేన్

పోగొట్టుకున్న పట్టీలు అప్పగింత

బంజారాహిల్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న పట్టీలను పోలీసులు మహిళకు అప్పగించారు. బంజారాహిల్స్‌కు చెందిన ముంతాజ్ బేగం ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 12న కార్యాలయానికి వెళ్తుండగా కాళ్లకు ఉన్న 20 తులాల వెండి పట్టీలను పోగొట్టుకుంది. కొద్దిసేపటి తర్వాత గుర్తించిన ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ వ్యక్తికి దొరికినట్టు తేలింది. అతడి నుంచి రికవరీ చేసి మహిళకు అప్పగించారు.

పోలీస్ విధులకు ఆటంకం.. వ్యాపారిపై కేసు



వివేక్ కోఠారి

బంజారాహిల్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై ఉన్న అక్రమ పార్కింగ్‌లను తొలగిస్తుండగా ఓ మార్బుల్ వ్యాపారి పోలీస్ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు వాదనకు దిగాడు. శ్రీనగర్‌కాలనీ కమలాపురికాలనీలో అక్రమ పార్కింగ్‌ల కారణంగా ప్రతీ నిత్యం ట్రాఫిక్‌జామ్ అవుతుందని, అంతేగాకుండా ఫుట్‌పాత్‌లపై నడిచేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందని కాలనీ వాసులు బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ నెల 12న స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అక్రమ పార్కింగ్‌లను తొలగించే పనికి శ్రీకారం చుట్టారు. అక్కడే ఉత్సవ్ మార్బుల్ షాప్ యజమాని వివేక్ కొఠారి కారు ఉండి. కారు తీయాలని కోరగా వాగ్వాదానికి దిగాడు. 'కారు తీసేది లేదు.. ఏం చేసుకుంటావో చేసుకో' అంటూ వాదించాడు. దీంతో ట్రాఫిక్ సీఐ హరి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు వివేక్‌పై కేసు నమోదు చేశారు. శనివారం అదుపులోకి తీసుకున్నారు.

భార్య ప్రియుడిపై పెట్రోల్ బాటిల్‌తో దాడి

బోరబండ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): భర్తతో విభేదించి భార్య కళ్యాణ్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ప్రియుడితో కలిసి కొంతకాలంగా సహజీవనం చేస్తోంది. ఈ నెల 11న మాజీ భర్త ఆమె నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు వెళ్లాడు. భార్య ప్రియుడిపై పెట్రోల్ బాటిల్‌తో దాడి చేశాడు. అపార్ట్‌మెంట్‌వాసులు గమనించి అరవడంతో అక్కడ నుంచి పారిపోయాడు. అదే రోజు భార్య ప్రియుడు బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

'ఓవర్‌టేక్ చేస్తావా..' అంటూ క్యాబ్ డ్రైవర్‌పై..

యూసుఫ్‌గూడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): 'ఓవర్‌టేక్ చేస్తావా..' అంటూ ఓ క్యాబ్ డ్రైవర్‌పై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు దాడి చేసి అతడి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ వివేకానందనగర్‌లో నివసించే డి.బలవర్ధన్‌రెడ్డి క్యాబ్‌డ్రైవర్. 12వ తేదీ తెల్లవారుజామున 3.40 గంటల ప్రాంతంలో ఈశ్వర్‌రెడ్డిని మధురానగర్‌లో డ్రాప్ చేసేందుకు వెళ్తున్నాడు. ఈ సమయంలో యూసుఫ్‌గూడ బీస్తీ హరిత అపార్ట్‌మెంట్ వద్ద ఓ ఇద్దరు స్కూటీని అడ్డంగా పెట్టారు. 'నన్నే ఓవర్‌టేక్ చేస్తావా..' అంటూ బెదిరించారు. ఇంతలో మరో బైక్‌పై ఇంకో వ్యక్తి అక్కడికి వచ్చారు. ముగ్గురు కలిసి క్యాబ్‌డ్రైవర్‌పై దాడి చేశారు. కారు డోర్ అద్దం పగలగొట్టి సెల్‌ఫోన్ తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగల దుకాణంలో చోరీ

బంజారాహిల్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నగల దుకాణంలో బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్. 55లోని వేగశ్రీ జువెలరీస్‌లో ప్రతీ నెల నగల ఆడిటింగ్ జరుగుతుంది. గతేడాది డిసెంబర్‌కు చెందిన ఆడిటింగ్ గత వారం నిర్వహించారు. ఇందులో పది తులాల నగలు కనిపించలేదు. స్టోర్ మేనేజర్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆనందం.. ఆహ్లాదం

పర్యాటక కేంద్రంగా రాష్ట్రపతి నిలయం



రాతిపై దర్శనమిస్తున్న దక్షిణామూర్తి శివుడు, నంది

అల్వాల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రాష్ట్రపతి నిలయం పర్యాటక ప్రాంతంగా ఆకర్షిస్తోంది. 163 సంవత్సరాల వారసత్వ కట్టడమైన ఈ నిలయాన్ని సాధారణ ప్రజలు సైతం వీక్షించవచ్చునని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన ఆదేశాలతో గత ఏడాది నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. నిలయంలోని ప్రెసిడెన్షియల్ వింగ్, భోజనశాలతో వంట గదిని డైనింగ్ హాల్‌కు కలిపే భూగర్భ సొరంగ మార్గం, అందులోని చేర్యాల పెయింటింగ్‌లను పర్యాటకులు ఆస్వాదిస్తున్నారు. నాలెడ్జ్ గ్యాలరీలతో పాటు రాష్ట్రపతులు ఉపయోగించిన బగ్గీలు, కార్లు చూడటంతో పాటు సెల్ఫీలు తీసుకుంటున్నారు. రాక్‌గార్డెన్, హెర్బల్ గార్డెన్, సీతాకోకచిలుక, నక్షత్రగార్డెన్ వంటి వివిధ తోటలు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి.

ప్రత్యేక ఆకర్షణగా నక్షత్రవాటిక

రాష్ట్రపతి నిలయంలో నక్షత్ర వాటిక ప్రత్యేక ఆకర్షణ. ఈ నక్షత్ర వనంలో వివిధ రకాల రాశులకు సంబంధించినటువంటి మొక్కలను పెంచుతున్నారు. వాటిని చూడటానికి సందర్శకులు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. గ్రహాలు, రాశులపై నమ్మకం ఉన్నవారు వనంలోని ఆయా రాశులకు సంబంధించిన మొక్కల వద్ద దోష నివారణ పూజలను కూడా చేసుకుంటారు.

ప్రత్యేకతలు..

టేకుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 36 మీటర్ల(120) అడుగుల పొడువైన ఫ్లాగ్‌పోస్ట్, జాతీయ జెండా, అక్కడ రాతిపై దర్శనమిస్తున్న దక్షిణామూర్తి, నంది శిల్పాలు, పైనుంచి జాలువారే నీళ్లు, శతాబ్దం కాలం నాటి రాతి బావి, మూడు మెట్ల బావులు, చిల్డ్రన్ పార్క్.

ఆహ్లాదంగా ఉంది



రాష్ట్రపతి నిలయం ప్రకృతి శోభితంగా ఆహ్లాదంగా ఉంది. పురాతన భవనాలు, దట్టమైన చెట్ల పొదలు, వివిధ రకాల పూలమొక్కలు, పండ్ల తోటలు అలరిస్తున్నాయి. నిలయంలో ఎంత తిరిగినా ఇంకా తిరగాలని అనిపిస్తుంది. నగరంలోనే ఉన్నామా అన్న రీతిలో ఈ ఆహ్లాదకరమైన వాతావరణం రాష్ట్రపతి నిలయంలో ఆకట్టుకుంటోంది. కేవలం రాష్ట్రపతి మాత్రమే బస చేసే ఈ నిలయంలో సామాన్య ప్రజలకు సైతం చూడటానికి అవకాశం కల్పించడం అభినందనీయం.

- శ్రీపతి ఉదయశ్రీ, లైసెన్స్‌డ్ ఇంజనీర్(జీహెచ్ఎంసీ)



36 మీటర్ల(120) అడుగుల పొడువైన ఫ్లాగ్‌హోస్ట్, జాతీయ జెండా



రాష్ట్రపతి నిలయంలో సందర్శకులు

సందర్శకులతో సంక్రాంతి సంబురాలు



రాష్ట్రపతి పర్యటన మినహా.. ఏడాది పొడువునా రాష్ట్రపతి నిలయం సందర్శకుల కోసం తెరిచి ఉంటుంది. ముఖ్యంగా ఇక్కడికి వచ్చే సందర్శకులకు పూర్తి స్థాయిలో ఆహ్లాదాన్ని కలిగించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. సంక్రాంతి సంబురాలను సైతం నిలయానికి వచ్చే సందర్శకులతోనే నిర్వహిస్తున్నాం. వీకెండ్‌లో సందర్శకులు పెద్దఎత్తున హాజరవుతున్నారు.

- డాక్టర్ రజనీప్రియ, ఎస్టేట్ మేనేజర్, రాష్ట్రపతి నిలయం



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఎస్సీవర్గీకరణను సమర్థిస్తూ.. పీఎంకు సీఎం లేఖ రాయాలి

● మందకృష్ణ మాదిగ

బౌద్ధనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీవర్గీకరణ కీలకదశలో ఉన్న ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతీసుకుని వర్గీకరణను సమర్థిస్తూ ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకాధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నాయకత్వంలో ఏడుగురు సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరగనున్నదన్నారు. వర్గీకరణను సమర్థిస్తు అఫిడవిట్ దాఖలుచేయాలని, తెలంగాణ అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి సీనియర్ అడ్వకేట్‌ను నియమించాలని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయించాలని సూచించారు. 2010వ సంవత్సరంలో ఎస్సీ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి మూడు ప్రతిపాదనలు సూచించిందన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ, వివిధ పార్టీల అభిప్రాయాలు తీసుకోమందని తెలిపారు. అయితే, ఒక్క కాంగ్రెస్ పార్టీ మినహా బీజేపీ, టీడీపీతో సహా అన్ని పార్టీలు వర్గీకరణకు మద్దతిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశాయని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విదేశాలకు వెళ్లకముందే ఈనెల 16లోపు వర్గీకరణ విషయంలో స్పందించి కేంద్రానికి లేఖ రాస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. శాసనమండలికి కడియం శ్రీహరి స్థానంలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ పదవిని మాదిగలకు ఇవ్వాలని కోరారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మరింత చోటు కల్పించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత జస్టిస్ వి.చంద్రకుమార్

పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్‌తో నిర్వహించాలి

● విశ్రాంత జస్టిస్ వి.చంద్రకుమార్

చార్మినార్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్‌తో నిర్వహించాలని విశ్రాంత జస్టిస్ వి.చంద్రకుమార్ సూచించారు. శనివారం పురానీహవేలిలోని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 'బ్యాలెట్ పేపర్ తేవాలి.. ఈవీఎంను తొలగించండి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎంపీజే జిల్లా స్థాయి నాయకులతోపాటు పలు సామాజిక సంస్థల ప్రతినిధులు, మేధావులు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశాలలో సైతం సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగిస్తుండగా మన దేశంలో ఎందుకు ఉపయోగించరని వారు ప్రశ్నించారు. మన దేశంలో ఉపయోగిస్తున్న ఈవీఎంలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రతిపక్షాలు సైతం ఈవీఎంల పట్ల సుముఖంగా లేవని వారు అన్నారు. ఎంపీజే జనరల్ సెక్రెటరీ సలీముల్ హిందీ సమావేశానికి కన్వీనర్‌గా వ్యవహరించారు. సమావేశంలో ఎంపీజే ప్రతినిధులు ఏహెచ్ షకీల్, షేక్ ఖాసిం, హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ అతిఫ్ ఇస్మాయిల్, షహనాజ్ ఫాతిమా, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి సరుకు

రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి వద్ద బ్యాగును తనిఖీ చేశారు. అందులో 10 కిలోల గంజాయి సరుకు ఉందని తెలుసుకున్న రైల్వే పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చారు. గంజాయి సరుకు సరఫరా చేస్తున్న వ్యక్తి బీహార్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చాడని, తని పేరు అజయ్‌కుమార్ అని తేలింది. నిందితుడిని అరెస్టు చేసి గంజాయి సరుకును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రయాణికుడి బ్యాగు అందజేసిన జీఆర్‌పీ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): విజయవాడకు చెందిన దిలీప్ అనే ప్రయాణికుడు తన బ్యాగ్ పోగొట్టుకోవడంతో వెంటనే సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేసిన కొద్ది గంటల్లోనే అప్రమత్తమైన జీఆర్‌పీ సీఐ ఇమాన్యూల్‌తో పాటు కానిస్టేబుళ్లు ప్రయాణికుడి బ్యాగును అందజేశారు. బ్యాగులో ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ వంటి ముఖ్యమైన వస్తువులు కలిగి ఉన్న బ్యాగు దొరకడంతో ప్రయాణికుడికి ఫోన్ చేసి స్టేషన్‌కు పిలిపించి అప్పగించారు.



సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కలర్స్ ఉత్సవ్ మేళా

ఆకట్టుకుంటున్న వింటర్ ఉత్సవ్ మేళా

హైదరాబాద్ సిటీ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కలర్స్ ఉత్సవ్ మేళాకు రోజురోజుకు సందర్శకుల తాకిడి పెరుగుతోందని నిర్వాహకులు రఫీక్ బేగ్ తెలిపారు. ఉత్సవ్ మేళాలో చిన్నారులు, పెద్దలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సందడి చేస్తున్నారని, అత్యంత అరుదైన వంద రకాల చేపలను తిలకించి ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. అండర్ వాటర్ టన్నెల్ నుంచి సముద్రం లోపలికి వెళ్లేలా ఏర్పాటైన ప్రత్యేక మార్గం సందర్శకులను ఆకట్టుకుంటోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంచారన్నారు. తెలంగాణ వంటకాలతో కూడిన ఫుడ్ కోర్టు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోందని మేళా ప్రతి రోజూ సాయంత్రం 4నుంచి రాత్రి 11గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు.



పార్లమెంట్ నియోజకవర్గంలోని దోబీఘాట్ పోచమ్మ బస్తీలలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఆకట్టుకుంటున్న ఫెస్టివల్





కైట్స్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నగరవాసులను అలరిస్తోంది. విభిన్నరకాల గాలిపటాలు కనువిందు చేస్తుండగా, అంతేస్థాయిలో మిఠాయిలు నోరూరిస్తున్నాయి. స్వీట్ కైట్ ఫెస్టివల్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గాయనీగాయకులు యాదయ్య, లింగం శ్రీనివాస్, విద్యానందచారి ఆలపించిన జానపద గీతాలు ఆకట్టుకున్నాయి.
- చిలకలగూడ, అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



ఆనందం.. ఆహ్లాదం

పర్యాటక కేంద్రంగా రాష్ట్రపతి నిలయం



రాతిపై దర్శనమిస్తున్న దక్షిణామూర్తి శివుడు, నంది,

అల్వాల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రాష్ట్రపతి నిలయం పర్యాటక ప్రాంతంగా ఆకర్షిస్తోంది. 163 సంవత్సరాల వారసత్వ కట్టడమైన ఈ నిలయాన్ని సాధారణ ప్రజలు సైతం వీక్షించవచ్చునని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన ఆదేశాలతో గత ఏడాది నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. నిలయంలోని ప్రెసిడెన్షియల్ వింగ్, భోజనశాలతో వంట గదిని డైనింగ్ హాల్‌కు కలిపే భూగర్భ సొరంగ మార్గం, అందులోని చేర్యాల పెయింటింగ్‌లను పర్యాటకులు ఆస్వాదిస్తున్నారు. నాలెడ్జ్ గ్యాలరీలతో పాటు రాష్ట్రపతులు ఉపయోగించిన బగ్గీలు, కార్లు చూడటంతోపాటు సెల్ఫీలు తీసుకుంటున్నారు. రాక్‌గార్డెన్, హెర్బల్ గార్డెన్, సీతాకోకచిలుక, నక్షత్రగార్డెన్ వంటి వివిధ తోటలు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి.

ప్రత్యేక ఆకర్షణగా నక్షత్రవాటిక

రాష్ట్రపతి నిలయంలో నక్షత్ర వాటిక ప్రత్యేక ఆకర్షణ. ఈ నక్షత్ర వనంలో వివిధ రకాల రాశులకు సంబంధించినటువంటి మొక్కలను పెంచుతున్నారు. వాటిని చూడటానికి సందర్శకులు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. గ్రహాలు, రాశులపై నమ్మకం ఉన్నవారు వనంలోని ఆయా రాశులకు సంబంధించిన మొక్కల వద్ద దోష నివారణ పూజలను కూడా చేసుకుంటారు.

ప్రత్యేకతలు..

టేకుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 36 మీటర్ల(120) అడుగుల పొడవైన ఫ్లాగ్‌పోస్ట్, జాతీయ జెండా, అక్కడ రాతిపై దర్శనమిస్తున్న దక్షిణామూర్తి, నంది శిల్పాలు, పైనుంచి జాలువారే నీళ్లు, శతాబ్దం కాలం నాటి రాతి బావి, మూడు మెట్ల బావులు, చిల్డ్రన్ పార్క్.

ఆహ్లాదంగా ఉంది



రాష్ట్రపతి నిలయం ప్రకృతి శోభితంగా ఆహ్లాదంగా ఉంది. పురాతన భవనాలు, దట్టమైన చెట్ల పొదలు, వివిధ రకాల పూలమొక్కలు, పండ్ల తోటలు అలరిస్తున్నాయి. నిలయంలో ఎంత తిరిగినా ఇంకా తిరగాలని అనిపిస్తుంది. నగరంలోనే ఉన్నామా అన్న రీతిలో ఈ ఆహ్లాదకరమైన వాతావరణం రాష్ట్రపతి నిలయంలో ఆకట్టుకుంటోంది. కేవలం రాష్ట్రపతి మాత్రమే బస చేసే ఈ నిలయంలో సామాన్య ప్రజలకు సైతం చూడటానికి అవకాశం కల్పించడం అభినందనీయం.
- శ్రీపతి ఉదయశ్రీ, లైసెన్స్‌డ్ ఇంజనీర్ (జీహెచ్ఎంసీ)



36 మీటర్ల(120) అడుగుల పొడవైన ఫ్లాగ్‌పోస్ట్, జాతీయ జెండా



రాష్ట్రపతి నిలయంలో సందర్శకులు

సందర్శకులతో సంక్రాంతి సంబురాలు



రాష్ట్రపతి పర్యటన మినహా.. ఏడాది పొడవునా రాష్ట్రపతి నిలయం సందర్శకుల కోసం తెరిచి ఉంటుంది. ముఖ్యంగా ఇక్కడికి వచ్చే సందర్శకులకు పూర్తి స్థాయిలో ఆహ్లాదాన్ని కలిగించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. సంక్రాంతి సంబురాలను సైతం నిలయానికి వచ్చే సందర్శకులతోనే నిర్వహిస్తున్నాం. వీకెండ్‌లో సందర్శకులు పెద్దఎత్తున హాజరవుతున్నారు.
- డాక్టర్ రజనీప్రియ, ఎస్టేట్ మేనేజర్, రాష్ట్రపతి నిలయం

సాహిత్య వారసత్వం కొనసాగాలి

● నందిని సిద్ధారెడ్డి
● ముఖచిత్రం, ముందడుగు గ్రంథాల ఆవిష్కరణ

రవీంద్రభారతి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పుస్తకాలు చదవడమే తక్కువ అవుతున్న నేటి పరిస్థితుల్లో సాహిత్య వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ నందిని సిద్ధారెడ్డి అన్నారు. అమ్మంగి వేణుగోపాల్, ఆయన కుమార్తె అమ్మంగి కవితాస్వామి రచించిన పుస్తకాలను ఒకే వేదికపై ఆవిష్కరించుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శనివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అమ్మంగి వేణుగోపాల్ రచించిన 'ముఖచిత్రం', అమ్మంగి కవితాస్వామి రచించిన 'ముందడుగు' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నందిని సిద్ధారెడ్డి పుస్తకాలను ఆవిష్కరించి రచయితను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని, పుస్తకాలను కాపాడుకోవాల్సిన అవసరముందని అన్నారు. తండ్రీ, కూతుళ్ళ పుస్తకాలను ఆవిష్కరించుకోవడం మరిచిపోని విషయమన్నారు. ఇలాంటి వారసత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. ప్రముఖ రచయిత డా.ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ అమ్మంగి వేణుగోపాల్ ప్రేరణతో తనలాంటి వారు ఎంతో మంది కవిత్వం రాశారని గుర్తుచేశారు. ఆయన కుమార్తె కవితాస్వామి కూడా ప్రేరణ పొంది కవిత్వం రాయడం అభినందనీయమని అన్నారు. శిల్పం సమాజానికి కనిపించేలా చేసేవారే కవి అని అన్నారు. తెలంగాణ భాషాభివృద్ధికి అమ్మంగి వేణుగోపాల్ కృషి చాలా ఉందని అన్నారు. జంట పుస్తకాలను ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి.వి.నరసింహస్వామి, పి.లక్ష్మీనారాయణ, తిరునగిరి దేవకీదేవి, డా.అప్పం పాండయ్య పాల్గొన్నారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు



చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

కులగణనపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలి

● ఫిబ్రవరి 5, 6 తేదీలలో బీసీల చలో ఢిల్లీ
● ఎంపీ ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని పార్లమెంట్ ఎన్నికలలోపే కులగణనపై మోదీ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ.2లక్షల కోట్లు కేటాయించాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఫిబ్రవరి 5, 6వ తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి వేలాది మంది బీసీలతో పార్లమెంట్ ముట్టడిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో బీసీల సంక్షేమానికి ఏం చేసిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీ కులగణన, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు మద్దతు తెలుపుతారని అన్నారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 22 నుంచి 50 శాతానికి పెంచాలని, క్రీమీలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ భద్రతా చట్టాన్ని తీసుకురావాలని, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, సుధాకర్ ముదిరాజ్, కోట్ల శ్రీనివాస్, నందగోపాల్, రామకృష్ణ, టి.రాజ్‌కుమార్, సి.రాజేందర్, ఉదయ్‌నేత, లింగయ్య యాదవ్, రాందేవ్, మల్లేష్, జి.కృష్ణయాదవ్, రాజేష్‌నేత పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

● బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి
● ప్రొఫెసర్ జి.హరగోపాల్

రాంనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించి వాటిని విద్యా సంస్థల కోసమే ఖర్చు చేయాలని సూచించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ విద్యా పటిష్టత - సమాజ భాగస్వామ్యం - ప్రభుత్వ కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని, ఈ సంక్షోభానికి గల కారణాలను వెతికి పట్టుకుని, పరిష్కారాలు చూపడానికి విద్యా కమిషన్‌ను నియమించాలని సూచించారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ చక్రధర్‌రవు, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, నాయకులు అట్లూరి విజయ్, పెద్దింటి రామకృష్ణ, కె.ఎస్.ప్రదీప్, ఎం.ఎం.కిష్టప్ప, పరశురాం, నాగిరెడ్డి, పి.మహేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, పాఠశాల విద్యలో ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

జాగ్రత్తలు పాటిస్తే... పండుగలు సంతోషంగా జరుపుకోవచ్చు

బోయిన్‌పల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు, యువత పతంగులను ఎగురవేసే సమయాల్లో పలు జాగ్రత్తలను పాటిస్తే పండుగను సంతోషంగా జరుపుకోవచ్చునని, మైదాన ప్రాంతాల్లో మాత్రమే పతంగులను ఎగురవేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ వందల సంఖ్యలో బోయిన్‌పల్లిలోని వివిధ కాలనీలలో చిన్నారులకు పతంగులను పంపిణీ చేస్తుంటారు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం జంపన్న ప్రతాప్ బోయిన్‌పల్లి బాపూజీనగర్, సంజీవయ్యకాలనీ, చిన్నతోకట్ట, కంసరిబజార్ ప్రాంతాలతో పాటు వివిధ బస్తీలలోని చిన్నారులకు, యువతకు పతంగులను పంపిణీ చేస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా చైనా మాంజా వాడకుండా పలు జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుకుమార్ గౌడ్, ముకేష్ యాదవ్, జాజుల క్రాంతి, పవన్, బాపూజీనగర్ చర్చి పాస్టర్ జాన్సన్ పాల్గొన్నారు.



బోయిన్‌పల్లిలో చిన్నారులకు పతంగులు పంచుతున్న జంపన్న ప్రతాప్‌తో స్థానికులు

చిలకలగూడ : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎంసీఆర్ ప్రజాసేవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యం.చంద్రశేఖరరావు శాసన సభ్యుడు పద్మారావుగౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి గాలిపటాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపి ఆదివారం చిలకలగూడలో పార్టీ కార్యాలయం వద్ద చిన్నారులకి ఉచితంగా పతంగులు అందజేయనున్నట్లు తెలిపారు.



ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కి పతంగులు అందజేస్తున్న చంద్రశేఖర్ తదితరులు



బొల్లారం, తిరుమలగిరిలలో పతంగుల షాపులు

తిరుమలగిరి : సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు కుర్రకారు పతంగులతో కుస్తీ పట్టి కేరింతలతో ఎగురవేస్తారు. అందులో భాగంగానే బొల్లారం, తిరుమలగిరిలలో పతంగుల షాప్‌లను ఏర్పాటు చేశారు. రకరకాల పతంగులను అమ్మకానికి అందుబాటులో ఉంచారు. మాంజ, చెరక్‌లను విక్రయిస్తారు.